నేటి దినపత్రిక
17 సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,4 జూలై 2024

సిఎం చంద్రబాబుకు పోస్టు కార్డు ద్వారా అభినందనలు

పెంటపాడు, మేజర్ న్యూస్: ఎన్నికల వ్యాని పెన్షన్లో ప్రకటించిన విధంగా చంద్రబాబు పెన్షన్లు పెంచి పంపిణీ చేసిన నేపథ్యంలో పోస్ట్ కార్డు ద్వారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ పెన్షనర్లు పోస్ట్ కార్డులు పంపించారు. పెంటపాడు మండలం మౌంజీపాడు గ్రామ పెన్షన్ లబ్దిదారులు పోస్ట్ కార్డ్స్ వ్రాసి చంద్రబాబు నాయుడుకి పంపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి, గ్రామ ఉపసర్పంచ్ ఆలపాటి రామకృష్ణ,భీమాడ సుబ్బారావు పలువురు వృద్ధులు పాల్గొన్నారు.

మెకానిక్‌ల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్

మొగల్తూరు,మేజర్ న్యూస్ : ప్రపంచ మెకానిక్స్ డే సందర్భంగా మొగల్తూరు పట్టణంలో శ్రీ బండి ముత్యాలమ్మ మోటార్ సైకిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా మొగల్తూరు పట్టణంలో నిర్వహించిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో మెకానిక్లతో కలిపి ఎమ్మెల్యే నాయకర్ మోటార్ సైకిల్ నడిపారు. అనంతరం జరిగినకార్యక్రమంలో కేకు కట్ చేశారు. నియోజకవర్గానికి సంబంధించిన మెకానిక్లు ఈ వేడుకలో పాల్గొన్నారు.

నేడే నూజివీడులో మామిడి రైతుల సమావేశం

నూజివీడు,మేజర్న్యూస్: నూజివీడులో మామిడి మార్కెట్ ఏర్పాటుకు సంబంధించి రైతులు, వ్యాపారులు,సంబంధిత అధికారులతో ఈ నెల 4వ తేదీ గురువారం ఉదయం10.30 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు వ్యవసాయమార్కెట్కమిటీకార్యదర్శి ఎం.శ్రీనివాస రావు తెలిపారు.సమావేశానికిరాష్ట్రగృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రికొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగాహాజరవుతారని,ఏలూరు జిల్లా నూజివీడు, ఆగిరిపల్లి, చాట్రాయి, ముసునూరు మండలాలతో పాటు ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట, తిరువూరు, మైలవరం, రెడ్డిగూడెం, ఏ.కొండూరు పరిసర ప్రాంతాల మామిడి రైతులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

కృష్ణా డెల్టాకు సాగు,తాగు నీరు

- నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన సిఎం చంద్రబాబు
- పట్టిసీమ,తాడిపూడి,పురుషోత్తపట్నం,పుష్కరల ద్వారా నీటి విడుదల రికార్డు
- గోదావరి జలాలను విడుదల చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు

పోలవరం,మేజర్న్యూస్ : దేశంలోనే నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన మొదటి వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని రాష్ట్ర జిల్లా వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకంలోని 2,4,6 పంపుల ద్వారా గోదావరి జలాలను బుధవారం ఉదయంమంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా యంత్రాల వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు,జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి,ఎమ్మెల్యేలు చిర్రిబాలరాజు,ముప్పిడి వెంకటేశ్వం రావు, పత్సమట్ల ధర్మరాజు లతో కలిసి పూజలు చేశారు. అనంతరం నీరు విడుదల ప్రదేశంలో గోదారమ్మకు పూజలు చేసి, హారతులు ఇచ్చారు. ఈసందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఏటా వేలాది టీఎంసీల గోదావరి వరద నీరు వృధాగా సముద్రంలోకి పోతుందని,పోలవరంప్రాజెక్టు పూర్తి అయ్యేలోగా దానిలో కొంతమేరైనా సాగుకి, త్రాగునీటికి వినియోగించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014లో నదుల అనుసంధానం కార్యక్రమంలో భాగంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రణాళిక చేశారన్నారు. పట్టిసీమ ద్వారా 20 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాలోని సాగు, త్రాగునీటికీ వినియోగిస్తామన్నారు. పట్టిసీమ రాష్ట్రానికి బంగారుసీమ అని మంత్రి కొనియాడారు. ఒకేరోజు పట్టిసీమ, తాడిపూడి,పురుషోత్త పట్నం, పుష్కర ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని విడుదల చేయడం ఒక రికార్డు అని మంత్రి చెప్పారు.

నిర్వాసితుల సమస్యలను కూడా ప్రాధాన్యతా గుర్తించి పరిష్కరిస్తామని మంత్రి రామానాయుడు చెప్పారు.

ఆర్డీఓ కె.అద్దయ్య, ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ నరసింహమూర్తి, ఈఈ బి.ఏసుబాబు,డి ఈ పెద్దిరాజు,రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు, తహసీల్దార్ జి.వి.ప్రసాద్, ఎంపిడిఓ జి.శ్రీనివాస్,సర్పంచ్ సబ్బవరపు శ్రీరామమూర్తి,ఎంపిటిసి సోమరోతు అనితాకుమారి,బొరగం శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

కలప స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ అధికారులు

వేలేరుపాడు,మేజర్న్యూస్ : మండలం లోని పాత ప్రభుత్వ వైద్యశాలలో అక్రమకలపను బుధవారం ఫారెస్ట్ అధికారులు స్వాధీనంచేసుకున్నారు. గుర్తు తెలియని స్మగ్లర్లు అక్రమ కలప రావణా చేసుకొని ఈ వైద్యశాల లో నిల్వఉంచి బయట ప్రాంతా లకు ఎగుమతి చేసే ప్రయత్నం లో కలప పట్టు బడింది అని గ్రామస్తులు చెబుతున్నారు.

ఏటిగట్టు పనులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నాగరాణి

నర్సాపురం,మేజర్న్యూస్ : నరసాపురం వశిష్ఠ గోదావరి ఏటిగట్టు పటిష్టం చేయడంతో పాటు, వరదలు వస్తే సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు తీసుకున్న అనంతరం తొలిసారిగా నరసాపురం విచ్చేసిన జిల్లా కలెక్టర్ సి.నాగరాణి బుధవారం వశిష్ఠ గోదావరి ఏటిగట్టు పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గతంలో కోతకు గురైన ప్రదేశాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. అనంతరం విలేకరులతో కలెక్టర్ మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గం లో జల వనరుల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రైనేజ్ పనులను పర్యవేక్షించడంజరిగిందని,పూర్తినాణ్యతతోనిర్మాణాలు జరుగుతున్నా యని తెలిపారు.ఏటిగట్టు పటిష్టతపనులుచాలావరకు పూర్తయ్యా యన్నారు. 2022లో 22 లక్షల క్యూసెక్కుల వరద నీరు ఆకస్మికంగా రావడంతో ఏటిగట్టుకు గండి పడిందని అన్నారు. ఇప్పటికే 24 కోట్ల రూపాయల వ్యయంతో 250 మీటర్స్ రివిట్మెంట్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నరసాపురం ఆర్డీవో బి.అచ్యుత్ అంబరీష్, డిఆర్డి ఎపిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, నరసాపురం తహసిల్దార్ ఎన్ ఎస్ ఎస్ ప్రసాద్, వశిష్ఠ సబ్ డివిజన్ డిఈ గంగుమల్ల శ్రీనివాస్,ఏ ఈ .కె.సుబ్బారావు,వశిష్ఠ కుడి యేటిగట్టుఎఇఇ జి.పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బిఎస్సార్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

- మెడికల్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే డా.కామినేని

కైకలూరు,మేజర్ న్యూస్: అఖిల భారత యాదవ యువజన సంఘం అధ్యక్షులు,ఆక్వా ట్రేడర్స్ అధినేత, దినేష్ ఇన్ఫ్రా మేనేజింగ్ పార్టనర్ బూరుబోయిన శ్రీనివాసరావు (బిఎస్ ఆర్)జన్మదినవేడుకలు కైకలూరు నియోజకవర్గంలో అట్టహాసంగా జరిగాయి. ప్రథమంగా మండలంలోని లోకుమూడి దత్తాశ్రమం నందు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కైకలూరు వారి ఆధ్వర్యంలో బిఎస్సార్ సౌజన్యంతో జన్మదిన వేడుకలలో భాగంగా ఉచిత వైద్య శిబిరం, స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఎస్సార్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని పేదలకు ఉచిత వైద్య శిబిరం, మరోపక్క అన్నా క్యాంటీన్ దాతగా నిలవడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో వివిధ భాగాలలో చేస్తున్న 11 మంది డాక్టర్లు 400 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయగా 35 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలుపాల్గొన్నారు.

జర్నలిస్టు రామకృష్ణ పిల్లల చదువు కోసం రూ.1 లక్ష అందచేసిన వెంకటరాజు

కామవరపుకోట,మేజర్న్యూస్: ఇటీవల మృతిచెందినకామవరపుకోట విశాలాంధ్ర విలేఖరి తాటిగడప రామకృష్ణ (రాము)పిల్లలచదువునిమిత్తం బయన గూడెం గ్రామానికి చెందిన నాటకశాల వెంకటరాజు లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ చదువు నిమిత్తం నిరుపేద విద్యార్థులకు తన వంతు సహాయంగా ప్రోత్సహించడమే తన లక్ష్యమని అన్నారు. మిత్రులు వీరమల్ల మధు మరియు కడిపి పాపారావుల అభ్యర్థన మేరకు రాము పిల్లల చదువు నిమిత్తం సహాయం అందజేశానని, రానున్న రోజులలోవారికి అండగా ఉంటానని తెలిపారు. కష్టపడి చదువుకుని వారి కుటుంబానికి భరోసాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్థిక సహాయం అందజేసిన వెంకటరాజుకు రాము భార్య భువన, సతీష్, లిఖితలు కృతజ్ఞతలు తెలియ చేయటంతో పాటు కష్టకాలంలో మాకు భరోసా అందించి మమ్మల్ని ఆదుకున్నందుకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.

ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

- జై భారత్ క్షీరారామ సంఘం అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు

పాలకొల్లు,మేజర్ న్యూస్: జై భారత్ క్షీరారామ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో పూలపల్లి త్రిపుల్ ఎస్ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఆక్వా రైతుల మహాసభ భుదవారం జరిగింది. జై భారత్ క్షీరారామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గాంధీ భగవాన్రాజు సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆక్వారైతుల సమస్యలను, కౌలు రైతుల మహా సభ వేదికగా అడిగి తెలుకున్నారు. ఆక్వా రైతులు కష్టపడి పండించిన పంటను బ్రతిమలాడుకుని అమ్ముకోవాల్సి పరిస్థితులు నేడు వుండడం దురదృష్టకరమని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డూప్లికేట్ సీడ్ ఉత్పత్తి చేసే హేచరీస్ పై సంభదిత అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, ఇప్పటివరకూ ఎలాంటి హేచరీని ఒకటైనా ఉందా అని పలువురు ఆక్వా రైతులు ప్రశ్నించారు. అసలు పర్యవేక్షణ చేయాల్సిన ఎంఫెడా ఏం చేస్తోందో చెప్పాలన్నారు. సంఘ అధ్యక్షుడు గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ ఆక్వా రైతుల ప్రతి సమస్యను తప్పక పరిష్కరిస్తామని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులకు తప్పకుండా న్యాయం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేసారు. త్వరలోనే ఆక్వా రైతుల సమస్యలు జై భారత్ క్షీరారామ ఆక్వా రైతు సంఘం ఆద్వర్యంలో పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. సంఘం కార్యదర్శి బోణం చినబాబు, అల్లూరి సత్యనారాయణ రాజు,కర్నేన గౌరు నాయుడు, కోడి విజయభాస్కర్, మేడిది జాన్ డేవిడ్ రాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, సజ్జా బుజ్జి,పెన్మెత్స రామభద్రరాజు, చంటిరాజు, వీరవల్లి చంద్రశేఖర్, బలభద్ర రాజు, పెద్ద సంఖ్యలో ఆక్వా రైతులు పాల్గొన్నారు.

ఏలూరులో వందే భారత్ రైలు ఆగే విధంగా చర్యలు

- భద్రాచలం - కొవ్వూరు రైల్వే పనులు వేగవంతం చేయాలి

- రైల్వే బోర్డు చైర్మన్‌కు ఎంపీ మహేష్ కుమార్ వినతి

న్యూఢిల్లీ / ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఏలూరు రైల్వే స్టేషన్‌లో వందేభారత్ రైళ్లకు హాల్ట్(నిలుపుటకు) అనుమతిని, భద్రాచలం-కొవ్వూరు రైల్వే లైన్ పనులు వేగవంతం చేయవలసిందిగా కోరుతూ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డు చైర్మన్, సీఈఓ జయ వర్మ సిన్హాకి వినతి పత్రం సమర్పించారు. న్యూఢిల్లీలోని రైల్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, ఏలూరు ప్రజల సౌకర్యార్థం,వారి ఆకాంక్ష మేరకు సికింద్రాబాద్ నుండి వైజాగ్ (వయ విజయవాడ) వెళ్లే వందే భరత్ రైలు ఏలూరు రైల్వే స్టేషన్‌లో హాల్ట్(నిలుపుటకు) అనుమతిని కోరుతూ, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వవలసిందిగా పుట్టా మహేష్ కుమార్ కోరారు. అందుకు జయ వర్మ సిన్హా సానుకూలంగా స్పందించడం జరిగిందని. త్వరలో ఏలూరులో వందే భారత్ రైలు నిలుపుదలకు తగిన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారని ఎంపీ తెలిపారు. ప్రజల చిరకాల స్వప్నమైన భద్రాచలం రోడ్ - కొవ్వూరు రైల్వేలైన్ మంజూరు 2012లో మంజూరైన 53 కిలోమీటర్ల పొడవైన భద్రాచలం-కొవ్వూరు రైల్వే లైన్‌తో హైదరాబాద్ - విశాఖపట్నం మధ్య దూరం రెండు గంటలు తగ్గుతుందని పుట్టా మహేష్ కుమార్ వివరి చారు.ఈ లైన్ పూర్తయితే ఏలూరు జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల అభివృద్ధికి కూడా దోహదపడుతుంది అని భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్‌ను పనులు వేగవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది, త్వరలో పనులు జరిగేలా చూస్తాను అని హామీ ఇచ్చారని వివరించారు.

నాన్ లోకల్ మాకొద్దు - లోకల్ ముద్దు

ఉదయం సమావేశంలో గుడాల గోపి

సాయంత్రం సమావేశంలో మాట్లాడుతున్న గుణ్ణం నాగబాబు

పాలకొల్లు,మేజర్న్యూస్: స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు వైఎస్ఆర్సిపి పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు అధ్యక్షత వహించారు. వైసీపీ ఓటమి చెందిన తర్వాత ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న గుడాల గోపిని మార్చాలని ఒక వర్గం పట్టు పట్టారు. పలువురు మాట్లా డుతూ అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు.లోకల్గా ఉన్న నాయకుడిని ఇన్చార్జిగా నియమించాలని, గుడాల గోపి నాయకత్వంపై వ్యతిరేక నినా దాలు చేశారు, 8వ తేదీన జరగనున్న వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా గుడాల గోపి ఆయన కార్యాలయంలో సమా వేశం ఏర్పాటు చేశారు, సాయంత్రం ఆయనకు వ్యతిరేకంగా వేరే వర్గం సమావేశం ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో గుణ్ణం నాగబాబు,మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు,ముచ్చర్ల శ్రీరామ్ పలువురు మాట్లాడారు.

తొలిసారి పోలవరం సందర్శించిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి

పోలవరం,మేజర్ న్యూస్: ప్రతిష్టాత్మక పోలవరం భారీ నీటిపారుదల ప్రాజెక్టును జిల్లా కలెక్టర్గా కె.వెట్రీసెల్వి బుధవారం తొలిసారి సందర్శించారు. ఏలూరు నుండి పోలవరం చేరుకున్న కలెక్టర్ తొలుత వ్యూ పాయింట్ నుండి పోలవరం ప్రాజెక్టు నుతిలకించారు. అధికారులతో కలిసి ప్రాజెక్టును, అక్కడ ఉన్న పనులను నిశితంగా పరిశీలించారు.ప్రాజెక్టు పనుల పురోగతిపై ఈఈ పీ.వెంకట రమణ, ఇతర ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు సైట్ లో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు మోడల్ గ్యాలరీని కలెక్టర్ వెట్రిసెల్వి తిలకించారు. కలెక్టర్ వెంట ఐటిడిఎ పిఓ యం.సూర్య తేజ, జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె. అద్దయ్య, తహసీల్దార్ ప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు వున్నారు.

పెదమైనవానిలంకను సందర్శించిన జిల్లా కలెక్టర్

నరసాపురం రూరల్,మేజర్ న్యూస్: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామం పెదమైనవానిలంకలోని డిజిటల్ కమ్యూనిటీ భవనాన్ని జిల్లా కలెక్టరు సి.నాగరాణి పరిశీలించారు. బుధవారం డిజిటల్ భవన్ నందు జరుగుతున్న శిక్షణలను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా ఎంత మంది శిక్షణ పొందారు, ప్రస్తుతం ఎన్నో బ్యాచ్ నడుస్తుందని తెలుసుకొని, వారికి శిక్షణ అనంతరం అందించే టూల్ కిట్స్, శిక్షణ కాలంలో అందించిన స్టైఫండు వివరాల రిజిస్టర్లును,కంప్యూటర్ల డేటాను పరిశీలించారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ధ్రువపత్రాలను జిల్లా కలెక్టరు అందజేశారు. అక్కడ ఉన్న శివాలయాన్ని జిల్లా కలెక్టరు సి.నాగరాణి దర్శించడం జరిగింది. జిల్లా కలెక్టరు వెంట నరసాపురం ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, డిఆర్డిఏపిడియం. యస్.యస్.వేణుగోపాల్, తహశీల్దారు యన్.యస్.యస్.ప్రసాదు, డిజిటల్ భవనం సూపర్వైజర్లు,సిబ్బంది,శిక్షణ పొందుతున్న యువతీ, యువకులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే బొలిశెట్టి నివాసం వద్ద ప్రజా దర్బార్

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నివాసం వద్ద బుధవారం ఉదయం నుంచి ప్రజాదర్బార్ నిర్వహించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి వందలాదిగా వచ్చిన ప్రజలు వారి సమస్యలను చెప్పుకుంటూ పరిష్కారం కోసం అభ్యర్థించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మున్సిపల్ అధికారులను,పోలీస్ అధికారులను రప్పించి వారి సమస్యలు వెంటనే పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటికి వాయిదాలు లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టణంలోని మంచినీరు, పారిశుధ్యం, గత ప్రభుత్వం కేటాయిం చిన కాలనీలో సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఇతర శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వై యన్ కళాశాలలోఅంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం

నర్సాపురం,మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల సామాజిక సేవా కేంద్రం ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం' ఘనంగా నిర్వహించి ప్రజలకు వస్త్ర సంచులను పంపిణీ చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమం సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ కాలుష్యము బాగా పెరిగి , వాతావరణంలో అనేక మార్పులు జరిగి ఎల్ నినో ప్రభావానికి లోనవుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో కళాశాల అకడమిక్ అడ్వైజర్ ఆర్.వి.సుబ్బారావు,కళాశాల డీన్ డా.గంధం శ్రీ రామకృష్ణ, అప్పన ఫణి, మల్లేశ్వర రావు, పరిమి రామ కృష్ణ, డా.రోనాల్డ్, డా. వరలక్ష్మి, సోమశేఖర్, యాకోబు, సోమేశ్వరీ, సామాజిక సేవా కేంద్రం సమన్వయకర్త బి.ఎన్.ఎస్.వి.ప్రసాద్, కళాశాల కార్యాలయ పరిపాలనాధికారి తోట ఏడుకొండలు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

13 మంది డిఎన్ఆర్ ఉమెన్స్ కళాశాల విద్యార్థినిలు ఎంపిక

పాలకొల్లు,మేజర్న్యూస్: శ్రీ దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రాంగణ ఎంపికలో టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్స్, విజయవాడ నందు పని చేయుటకు ఎంపికైన 13 మంది విద్యార్థినులను అభినందిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ డా.శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ ,సిపిడిసి సభ్యులు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గాదె జనార్ధన గుప్త, అడబాల వెంకటరమణ,కొమ్ముల మురళీకృష్ణ, బారిష్టర్,డా.రమణ,మమత,శైలజ,విజయలక్ష్మి,సంధ్య అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

లేస్ ఉత్పత్తులకు సౌకర్యాలు కల్పిస్తాం

- యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ సి నాగరాణి

నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : లేస్ సెంటర్ల ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ పరంగా కావలసిన సౌకర్యాలను కల్పిస్తామని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి అన్నారు. బుధ వారం మండలంలోని సీతారాంపురం (సౌత్) అలంకృతి లేసు పార్కును, రుస్తుంబాధ అంతర్జాతీయ లేస్ ట్రెడ్ సెంటరును ఆమె పరిశీలించారు. తొలుత లేసు పార్క్ మేనేజరు యస్.కుసుమ కుమారి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం లేసు ఉత్పత్తికి సంబంధించిన వివరాలు జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ రంగం అభివృద్ధికి ప్రభుత్వ పరంగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా కలెక్టరు సి.నాగరాణి స్పష్టం చేశారు. అనంతరం రుస్తుం బాధ గ్రామ ంలో గల అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టి మొదటిసారి రుస్తుం బాధ విచ్చేసిన ఆమెకు గ్రామ సర్పంచ్ బందెల భారతి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత్ అంబరీష్, డియార్డి ఏపిడి యం.యం.యస్. వేణుగోపాల్, తహశీల్దారు యన్.యస్.యస్. ప్రసాదు, అంతర్జాతీయ లేసు ట్రెడ్ సెంటరు నిర్వాహకులు కలవకొలను తులసీ రావు,పార్కు మేనేజరు యస్.కు సుమ కుమారి, రుస్తుంబాధ గ్రామ సర్పంచి బందేల భారతి,బోర్డు డైరెక్టర్లు, ఎగుమతి దారులు, లేసు అల్లికల మహిళలు, ట్రైనింగు పొందు తున్న మహిళలు, అలంకృతి లేసు పార్కు, అంతర్జాతీయ లేస్ ట్రెడ్ సెంటరు సిబ్బంది పాల్గొన్నారు.

శాసనసభ్యులు పత్సమట్లను కలిసిన టిడిపి నాయకులు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ఉగుంటూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే పత్స మట్ల ధర్మరాజును బుధవారం ఉదయం ఆయన నివాసంలో ద్వారకాతిరుమల టిడిపి నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి దుశాలువాతో సత్కరించి ప్రసాదాలను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ టిడిపి నాయకులు ఉన్నారు.

మురుగునీటి వివాదంలో భార్య, భర్తపై హత్యాయత్నం

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : మురుగునీరు ఇళ్ల మధ్యన వస్తుందన్న విష యంపై ఇరు కుటుంబాల మధ్య నెలకొన్న వివాదం ఘర్షణకు దారితీసి మరణాయుధాలతో దాడి చేయగా రక్తస్రావంతో భార్య, భర్త తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిగురుకోట గ్రామానికి చెందిన పరసా బాలాజీ ఇంటికి ప్రక్కన తుమ్మ సురేష్ ఇళ్ల మధ్య వాడుతున్న మురుగునీరు నడకదారిలో వస్తున్నాయన్న సమస్యపై గ్రామ పెద్దలతో పంచాయతీ నడిచింది. ఈ క్రమంలో సమస్య పునరావృతం కావడంతో సురేష్,అతని భార్య అనిత కత్తులతో పరసా బాలాజీ, భార్య దేవిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాలాజీ, దేవీలను ఎస్ఐ డి.వెంకట్ కుమార్ 108 వాహనంలో గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరి ఆరోగ్య పరిస్థితి విషమించటంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మొక్కలు నాటిన బిజెపి నాయకులు

నర్సాపురం,మేజర్న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు "తల్లికి వందనం" కార్యక్ర మంలో భాగంగా ప్రతి కార్యకర్త తన తల్లి పేరు మీద ఒక మొక్క నాటే కార్యక్రమం పట్టణంలో బుధవారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో, దేవాలయాలు దగ్గర భారతీయ జనతా పార్టీ కార్యకర్త లు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు మునుకోటి వెంకటేశ్వరావు అధ్యక్షత వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ మేకల సతీష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి గునిశెట్టి శ్రీనివాస్ "తల్లికి వందనం" కార్యక్రమం ఇంచార్జ్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ కొప్పర్తి వెంకట్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కంచర్ల నాగేశ్వరావు జిల్లా ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి మోరంపూడి రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి అగ్నిహోత్రం రవికిరణ్, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు వనమాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కునపరెడ్డి రాంబాబు, సంఘాన్ని వెంకటేశ్వరావు ,గొర్ల కొండ, యువమోర్చా నాయకులు పరిమి రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ చొరవతో వృద్ధుడికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు నగరంలో ఒక వృద్ధుడు తనకు పెన్షన్ అందలేదని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ఫోన్ 9491041188 నెంబర్ కు వాట్సాప్ ద్వారా తెలియజేయగా కలెక్టర్ వెంటనే స్పందించి అధికారులను ఆదేశించడంతో గంటల వ్యవధిలో ఆ వృద్ధుడికి పెన్షన్ సచివాలయ సిబ్బంది పెన్షన్ అందించారు. వివరాలలోకి వెళితే పోలవరంనకు చెందిన సామజిక పెన్షన్ లబ్ధిదారు యు. వెంకటరమణమూర్తి జూన్, 29వ తేదీన ప్రమాదానికి గురవడంతో ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ నాలుగు వేల రూపాయలతో పాటు గత మూడు నెలల బకాయిలతో 7 వేల రూపాయలు పెన్షన్ అందిస్తున్నది తెలిసి,తాను ఏలూరులో ఉండడంతో తనకు పెన్షన్ రాదేమోనని ఆందోళనతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కి వాట్సాప్ ద్వారా తన తమస్యను తెలియజేసారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి పర్యటన సందర్భంగా పోలవరంలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ వాట్సాప్ సమాచారంపై వెంటనే స్పందించి ఏలూరులోని డీఆర్డీఏ ప్రాజెక్ట్ అధికారిని వెంకటరమణమూర్తికి ఏలూరు ఆసుపత్రిలో పెన్షన్ అందించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు హుటాహుటిన స్పందించి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో యు.వెంకట రమణమూర్తిని కలిసి సచివాలయ సిబ్బందిచే పెన్షన్ అందించారు. ఈ విషయంపై వెంకటరమణమూర్తి స్పందిస్తూ తనకు ఈ నెల పెన్షన్ అందుతుందో, లేదోనని ఆందోళన చెందానని, ప్రజల తమ సమస్యలను తన ఫోన్ నెంబర్ కు తెలియజేయవలసిందిగా దినపత్రికలలో జిల్లా కలెక్టర్ ప్రకటన చూసి వెంటనే తన ఫోన్ ద్వారా తన సమస్యను జిల్లా కలెక్టర్ వారి ఫోన్ తెలియజేసానని, తన సమస్యకు ఇంత త్వరగా పరిష్కారం లభిస్తుందని ఊహించలేదన్నారు. వెంటనే స్పందించి తన సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్కు వెంకటరమణమూర్తి తన కృతజ్ఞతలు తెలియజేసారు

నేటి విద్యా సంస్థల బంద్‌కు మద్దతు - డి.వై.ఎఫ్.ఐ

పెనుగొండ,మేజర్ న్యూస్: కేంద్రంలో నీట్ పరీక్ష ఫలితాలలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యు లపై కఠిన చర్య తీసుకో వాలని, కేంద్ర విద్యా శాఖా మంత్రి తక్షణం రాజీనామా చేయాలని కోరుతూ దేశంలోని ప్రజాతంత్ర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 4వతేదీ గురువారం జరగనున్న కేజీ – పిజి విద్యాసంస్థల బంద్ పిలుపుకు కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి.వై.ఎఫ్.ఐ) పశ్చిమ గోదావరి జిల్లా సంపూర్ణ మద్దతు తెలియజేయనున్నట్లు డి.వై.ఎఫ్.ఐ జిల్లాఅధ్యక్ష,కార్యదర్శులు యన్.వి.యన్ శర్మ,గేదెల ధనుష్ బుధవారం ప్రకటనలో తెలియజేసారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే 65 సార్లు పరీక్ష పేపర్లు లీకయ్యాయన్నారు. తక్షణం నీట్ పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు.రేపటి విద్యాసంస్థల బంద్‌కు అన్ని ప్రభుత్వ,ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు,తల్లితండ్రులు సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

టూ వీలర్ మెకానిక్‌లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : టూ వీలర్ మెకానిక్ లకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని మెకానికుల సంఘం అధ్యక్షులు చిలుకోటి నాగరాజు కోరారు. టూవీలర్ మెకానిక్ లు మండలంలో ర్యాలీ,కేక్ కటింగ్,పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజ రోడ్ సెంటర్లో టిడిపి నాయకులు కొడాలి వినోద్,తాహసిల్దార్ ఎస్ ఎల్ ఎన్ కుమారి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా కొడాలి వినోద్ మాట్లాడుతూ మెకానిక్ కార్మికుల డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మంగనేని బాబ్జి, కార్యదర్శి ఎన్ పణీంద్ర,కోశాధికారి ఎండి బాజాని, సంయుక్త కార్యదర్శి షేక్ సులేమాన్,మెకానిక్ లు,సహాయకులు పాల్గొన్నారు.

చెరువు గట్లపై అస్తవ్యస్తంగా విద్యుత్ వైర్లు

- ప్రమాద భారినపడుతున్న కూలీలు,స్థానికులు

ముదినేపల్లి,మేజర్న్యూస్ : చేపల, రొయ్యల చెరువుల సాగుకు ఏర్పాటు చేసుకున్న వైర్లు ప్రాణంతకంగా మారాయి. చెరువుగట్లపై వైర్లు అస్తవ్యస్తంగా ఉంచడంతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి. ముదినేపల్లి మండలంలో కొమర్రు, దేవరం, వాడవల్లి, వైవాక, కోడూరు , చిగురుకోట, కొరగుంటపాలెం, బొమ్మినంపాడు తదితర గ్రామాల్లో ఈ పరిస్థితులు కనిపిస్తున్నాయి. చేపల చెరువు సాగుకు విద్యుత్ కనెక్షన్లు పొందిన రైతులు వారు ఇచ్చిన నిబంధనల మేరకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసుకొనడం లేదు. తమకు అనుకూలంగా చెరువు గట్లపై వైర్లు వదిలేయడం వాటికీ మధ్యలో తెగడం తేమలో వైర్లు ఉండడం వాటి బారిన పడి పలుచోట్ల మృత్యువాత పడిన సంగతి విధితమే. విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన సిబ్బంది విద్యుత్ వాడకం ఏవిధంగా జరుగుతుందో చూడకపోవడం గమనార్హం. సిబ్బంది చేతివాటం వలన అక్రమ పద్ధతిలో వాడకం జరుగుతోదన్న విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. ఈ పరిస్థితులను చక్కబరిచేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది మండలంలో చేరువుల వద్ద పరిశీలించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారాలు

భీమడోలు,మేజర్ న్యూస్ : దివ్యాంగులలో దాగి ఉన్న అపరిమితమైన స్వాభావిక ప్రతిభను పెంపొందించడంతోపాటు, వారి వికాసానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ, సహకారాలు అందజేయాలని భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.బి.రవికుమార్ కోరారు. గుండుగొలనులో బుధవారం నిర్వహించిన రెండు వేరు,వేరు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు. అతిథిగా భీమడోలు ఎస్సై వై.సుధాకర్ హాజరయ్యారు. దీనిలో భాగంగా శ్రీ విఘ్నేశ్వర దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా స్థానికంగా గల 60 మంది దివ్యాంగులకు దాతల సహకారంతో సన్నబియ్యం, పండ్లు, పోషకాహారం అందించే కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా దాత మంతెన సూర్యనారాయణ రాజు సమకూర్చిన సన్న బియ్యం,ఇతర వస్తువులను విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి తరపున దివ్యాంగులకు అందజేశారు. వేరొక కార్యక్రమంలో భాగంగా శ్రీ విద్యాలయ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో చదివి గత సంవత్సరం నిర్వహించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మార్కుల సాధనలో మండల స్థాయిలో ద్వితీయ స్థానంతో పాటు ఇతర స్థానాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రతిభా పురస్కార అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా దాత దాట్ల సూరపరాజు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందజేసిన నగదుతో పాటు ప్రతిభా పురస్కారాలను కలిపి అందజేశారు. ఇదే క్రమంలో సదరు విద్యార్థుల కుటుంబ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ విద్యాలయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ జి.సురేష్ స్థానికంగా విద్యా వ్యాప్తికి, ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించటానికి తమ సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో ప్రముఖులు దాట్ల కృష్ణం రాజు, సీతారామరాజు, హ్యిమల రాజుతో పాటు సేవా చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ప్రాణదాన ట్రస్ట్‌కు ఉచితంగా మందులు అందజేత

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: చిన్న వెంకన్న ఆలయ ప్రాణదాన ట్రస్ట్‌కు ద్వారా నిర్వహిస్తున్న దేవాలయ ఉచిత ప్రథమ చికిత్స కేంద్రానికి తెనాలి వాస్తవ్యులు శ్రీశైల భక్తా సేవా సమితి ద్వారా అధ్యక్షులు ఏవి సుబ్బయ్య, పి గోవర్ధన్, కేబీఎన్ గుప్తా, సహాయంతో శ్రీశైల సేవా భక్త సమితి మెడికల్ ఎన్సీఆర్ ఎం పూర్ణచంద్రరావు, ఏవి సాంబశివరావు, ద్వారా శ్రీవారి దర్శనానికి నడకదారి వచ్చే సుమారు 3000 మంది భక్తులకు సరిపడా మందులను ప్రథమ చికిత్స కేంద్ర వైద్యులుడాక్టర్రాజేంద్రప్రసాద్,డిప్యూటీ ఈవో బాబురావుకి అందజేశారు,వారికి స్వామివారి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు తీర్థప్రసాదాలను అందజేశారు.

ఉపాధ్యాయునిగా మారిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

- బుట్టాయిగూడెం మండలంలో సుడిగాలి పర్యటన
- బాలికల ఆశ్రమ పాఠశాల,ప్రభుత్వ పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాల తనిఖి

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యాబోధనలు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. బుధవారం బుట్టాయిగూడెం మండలం రామనర్సాపురంలో ప్రభుత్వ పాఠశాల అంగన్ వాడీ కేంద్రాల పనితీరును కలెక్టర్ కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యద్వారానే అభివృద్ధి సాధ్యమని ప్రతి పేదకుటుంబం పేదరికం నుండి వచ్చేందుకు తమ పిల్లలను విద్యావంతులుగా చేయాలని కలెక్టర్ అన్నారు. పిల్లల తరగతి గదికి వెళ్లి పిల్లలకు అందిస్తున్న విద్యాబోధనలపై ఆరా తీశారు. పిల్లలతోటి కలెక్టర్ స్వయంగా తరగతిలోని బ్లాక్ బోర్డుపై లెక్కలకు సంబంధించిన ప్రశ్నలను అడిగి పిల్లల నుంచి జవాబులను రాబట్టారు. పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్నం భోజన పథకం,స్కూలు యూనిఫారాలు,ఉచిత పుస్తకాల పంపిణీ,త్రాగునీరు, తదితర అంశాలపై సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యా ర్థుల ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని పాఠశాల పరిశు భ్రతకు అధిక ప్రాదాన్యతనివ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం గ్రామ ప్రజలతో వారి సమస్యలను పాఠశాల, అంగన్వాడీ కేంద్రం పనితీరును, పారిశుధ్యం నిర్వహణ, వైద్యసేవలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలతో మమేకమై వారినుండి సమాచారాన్ని తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట పివో ఐటిడిఎ యం.సూర్యతేజ,ఆర్డిఓ కె.అద్దయ్య,మండల తహశీల్దార్లు,మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ దిస్టిబొమ్మ దగ్ధం ప్రయత్నాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు

ఏలూరు,మేజర్ న్యూస్: కాంగ్రెస్ నేత పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధి గారు పార్లమెంట్‌లో బిజెపిని ప్రధాని మోడీని వివిధ అంశాలపై ప్రశ్నించి నందుకు సమాధానం చెప్పలేక ఆయ అంశాలను ప్రక్కదోవ పట్టించేందుకు బుధవారం ఏలూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఎదురుగ బిజెపి శ్రేణులు రాహుల్ గాంధీ గారి దిస్టిబొమ్మను దగ్ధం చేసె ప్రయత్నాన్ని జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాయి. ఈ సందర్భంగా రాజనాల రామ్మోహనరావు మాట్లాడుతూ డి మోనిటైజేషన్ నుంచి ఇప్పటివరకు మోడీ ప్రభుత్వం చేసిన అఘాత్యాలకు మోడీని దేశ బహిష్కరణ చెయ్యాలి అని వ్యాఖ్యనించారు సమస్యలను పరిష్కరించటం మానేసి ప్రశ్నించే గొంతు నొక్కాలని మోడీ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమం లొ సాదే బాబు ప్రసాద్,లంక రామ్మోహన్,దాసరి రాంప్రసాద్, కొమ్మన సాంబశివరావు , దండుబోయిన చంద్రశేఖర్,కెఎన్ఎస్ మూర్తి,సేవాదళ్ సుబ్బారావు లాజర్, సూర్యనారాయణ. మొదలైనవారు పాల్గొన్నారు.

ఎమ్మార్వీ కథ 'రాములమ్మ రావి'కి బహుమతి

పెనుగొండ,మేజర్ న్యూస్: ప్రముఖ కథా రచయిత ఎమ్మార్వీ సత్యనారాయణ మూర్తి రచించిన 'రాములమ్మ రావి 'కి జాతీయ స్థాయి కథల పోటీలో బహుమతి పొందినది. బుధవారం మూర్తి, విలేకరులతో మాట్లాడుతూ,తెలుగు తల్లి కెనడా డే పత్రిక (అమెరికా) వారు నిర్వహించిన జాతీయస్థాయి కథల పోటీలో తన కథ 'రాములమ్మ రావి 'కి బహుమతి లభించిందని తెలిపారు. గత నెలలో కథా వేదిక (అమెరికా) వారు నిర్వహించిన జాతీయస్థాయి కథల పోటీలో 'గంగరావి చెట్టు ' కి ఎమ్మార్వీ కి, ప్రథమ బహుమతి వచ్చింది.పలు బహుమతులు, అవార్డులు పొందిన మూర్తిని స్థానిక ఎస్ వికెపి అండ్ డాక్టర్ కెఎస్ రాజు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్ర రాజు, త్యాగరాజు గానసభ అధ్యక్షురాలు డాక్టర్ కె.అన్నపూర్ణ,విశ్రాంత ప్రిన్సిపాల్ నిట్టల వెంకట రమణమూర్తి, ఆర్.ఎస్.రామ మోహనరావు అభినందించారు.

ఎమ్మెల్యే బడేటి సహకారంతో ఏలూరు అభివృద్ధి

- నగరపాలక సంస్థ మేయర్ నూర్జహాన్ పెదబాబు

ఏలూరు,మేజర్న్యూస్: నగర పాలక సంస్థ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నూర్జహాన్ పెదబాబు అధ్యక్షతన బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగింది.ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ఎజెండాలో పొందుపరిచిన 11 అంశాలు త్రాగునీరు,వీధి దీపాలు,స్కూల్లో పనిచేస్తున్న పార్ట్ టైమ్ స్వీపర్లకు కంటిజెన్సీ చార్జీలు,అద్దె భవనాల్లో ఉన్న సచివాలయాల అద్దె చెల్లింపు,అదేవిధంగా కార్పొరేషన్ కు ఆదాయం వచ్చే విధంగా పెట్రోల్ బంక్ డీలర్ షిప్ తీసుకోవడం వలన బంకు నిర్వహణ మూలధనంతో పాటు కమిషన్ కూడా వస్తుందన్నారు. దీంతో సభ్యులందరూ అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అదేవిధం గా నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులవారిని కార్పొరేటర్లు అందరం కొన్నిరోజులక్రితం కలిసి నగర అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని తెలియ చేసామన్నారు. కో–ఆప్షన్స్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ నగరపాలక సంస్థ అభివృద్ధి విషయంలో ప్రతి విషయాన్ని శాసనసభ్యులు చంటి దృష్టిలో పెట్టి వారి ఆమోదంతోనే పనులు చేయడం జరుగుతు ందన్నారు.

ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశీ శ్రీనివాస రావు,నూకపెయ్యినుధీర్‌బాబు,కార్పొరేటర్లు,కో–ఆప్షన్‌సభ్యులు, కమిషనర్ సంక్రాంతివెంకటకృష్ణ,ఎస్.ఈ,ఎం.ఈ,సెక్రటరీ, ఎంహెచ్ఓ, అన్ని సెక్షన్లఅధికారులు,డిఈ లు,ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.